క్లుప్తంగా

వరి పంటల పరిశీలన


తెగుళ్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కమాన్‌పూర్: మండలంలోని పేంచికల్‌పేట గురువారం వరిపంటలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. ప్రస్తుతం వరిలో ఆకునల్లి తెగుళ్లు వస్తున్నాయని, తెగుళ్లను గుర్తించి నివారణకు వాడే మందుల వివరాలు సలహాలు, సూచనలు ఇచ్చారు. శాస్త్రవేత్తలు సతీశ్ చంద్ర, రజినీకాంత్, రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, ఏవో రామకృష్ణ ఉన్నారు.

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

జ్యోతినగర్: కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి 7న హైదరాబాద్‌లో జరగనున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ రామగుండం సోలార్ ప్లాంట్ వద్ద గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు జరుగనుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు గుండు రాజయ్య, సురేశ్, రమేశ్, శివాజీ, తిరుపతి, బాలాజీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం రిజర్వాయర్ వద్ద శుక్రవారం జరిగే గణేశ్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను గురువారం ఎస్సై కొట్టే ప్రసాద్, ఎంపీడీవో లలిత, తహసీల్దార్ వాసంతి గురువారం పరిశీలించారు. రిజర్వాయర్ వద్ద విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలను వరుస క్రమంలో తీసుకువచ్చేలా పోలీసులు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీవో మారుతి, కార్యదర్శి ప్రసాద్ ఉన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ


అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రామగుండం: రాష్ట్రీయ ఆవిష్కార అభియాన్ (ఆర్ఏఏ) కార్యక్రమంలో భాగంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (డీఎస్ఈ) ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా కేంద్రంలో వివిధ పాఠశాల విద్యార్థులకు జిల్లాస్థాయి గణిత–సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. రామగుండం మోడల్ స్కూల్ విద్యార్థి పి.అఖిల్ ప్రతిభ కనబరిచాడు. ప్రిన్సిపాల్ సదానందం యాదవ్, మ్యాథమెటిక్ ఉపాధ్యాయుడు వెంకటస్వామి, ఫిజిక్స్ ఉపాధ్యాయురాలు సబితా తదితరులు అఖిల్‌ను అభినందించారు.

తాగునీటికి ఇబ్బందులు రానివ్వం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం ఎస్సీకాలనీలో తాగునీటి సరఫరా కోసం పైపులైన్ నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ గురువారం ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో తాగునీటి సరఫరా కోసం రూ.4లక్షలు నిధులు మంజూరు చేయించినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే విజయరమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్, మాజీ ఎంపీపీ బాలె మల్లీశ్వరి సమ్మయ్య, నాయకులు బద్రి, మేడి అశోక్‌గౌడ్, పరశురాములుగౌడ్, చీర ఓదెలు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

పెద్దపల్లిరూరల్: దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజలపై జీఎస్టీ పన్నుల భారం తగ్గించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు రాకేశ్, రమేశ్ అన్నారు. పెద్దపల్లిలోని జెండాచౌరస్తా వద్ద గురువారం ప్రధానమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు తంగెడ రాజేశ్వర్‌రావు, పోల్సాని సంపత్‌రావు, గుడ్ల సతీశ్, సురేందర్, ఉమేశ్, కుమార్, రాజేంద్రప్రసాద్, అంజి, శివసాయి, శ్రీకాంత్, నవీన్, దేవేందర్, సంజీవ్, మధు, ప్రశాంత్, రమేశ్, రాజు పాల్గొన్నారు.


రామగిరి: సెంటినరీకాలనీ సార్వజనిక గణేశ్ ఉత్సవ మండలి ఆధ్వర్యంలో 118 రకాల నైవేద్యాలు


పెద్దపల్లిరూరల్: శాంతినగర్‌లో..


జ్యోతినగర్: పూజల్లో రావూస్‌స్కూల్ విద్యార్థులు


సుల్తానాబాద్: పూజల్లో ఎమ్మెల్యే విజయరమణారావు


ఎలిగేడు: గణపయ్యకు పూజలు


కమాన్‌పూర్: గోకుల్‌నగర్‌లో పూజలు


రామగుండం: పాతబజార్‌లో..


యైటింక్లయిన్‌కాలనీ: పూజల్లో మనాలిఠాకూర్


గోదావరిఖనిటౌన్: హోమంలో భక్తులు


ఓదెల: కొలనూర్‌లో..


జ్యోతినగర్: పూజలు చేస్తున్న భక్తులు

ఏకదంతాయ విద్మహే.. వక్రతుండాయ ధీమహి

పెద్దపల్లిరూరల్/రామగుండం/జ్యోతినగర్/సుల్తానాబాద్/యైటింక్లయిన్‌కాలనీ/ఓదెల/కమాన్‌పూర్/ఎలిగేడు: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో నెలకొల్పిన వినాయక మండపాల్లో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. గణనాథుల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. 'ఏకదంతాయ విద్మహే.. వక్రతుండాయ ధీమహి తన్నోదంతి ప్రచోదయాత్' అంటూ భక్తులు గణపతిని స్తుతిస్తూ మహా ప్రసాదాలు, వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు.

ఇందిరానగర్‌లో శానిటేషన్ స్పెషల్‌డ్రైవ్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరానగర్‌లో గురువారం అధికారులు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందిరానగర్‌ను క్లీన్‌లీ నెస్ టార్గెట్ యూనిట్‌గా గుర్తించిన గార్బేజ్ వల్నరేబుల్ పాయింట్‌ను శుభ్రం చేశారు. పేరుకుపోయిన చెత్తను జేసీబీ వాహనంతో తొలగించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పర్యవేక్షించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, వార్డు ఆఫీసర్ సాయి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధూకర్, శానిటరీ జవాన్ సంపత్ పాల్గొన్నారు.


చెత్తను తొలగిస్తున్న బల్దియా సిబ్బంది

సంక్షిప్త వార్తలు

• నియామకం

ధర్మారం: వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫోరం రాష్ట్ర సలహాదారుగా ధర్మారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్‌ను నియమించినట్లు ఫోరం రాష్ట్ర చైర్మన్ గంగారెడ్డి తెలిపారు. మేడ్చల్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా నియామకం చేసినట్లు పేర్కొన్నారు.

• పంచాయతీ భవన నిర్మాణానికి వినతి

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్‌లో పంచాయతీ భవనం నిర్మించాలని బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి తువ్వ సతీశ్‌యాదవ్ కోరారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లోని భూపరిపాలన కమిషనర్ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

• బసంత్‌నగర్ ఎస్సైపై ఫిర్యాదు

గోదావరిఖని: పిలిస్తే ఆలస్యంగా వచ్చాడన్న కారణంతో తనపై దాడికి పాల్పడిన బసంత్‌నగర్ ఎస్సైపై చర్య తీసుకోవాలని పాలకుర్తి మండలం పుట్నూరుకు చెందిన మంచినీళ్ల రాకేశ్ కోరారు. ఈ విషయంపై రామగుండం సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా తనను బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారని, కేవలం ఆలస్యంగా వచ్చానన్న కారణంతో ఎస్సై కొట్టాడని పేర్కొన్నారు.

• మట్టి లారీల పట్టివేత

ముత్తారం: మండలంలోని పారుపల్లి శివారులో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న మూడు లారీలను బుధవారం రాత్రి జిల్లా మైనింగ్ అధికారులు పట్టుకున్నారు. మండలంలో జాతీయ రహదారి నిర్మాణం కోసం ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు సంఘటనకు వెళ్లి పరిశీలించామని జిల్లా భూగర్భ గనులశాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. పట్టుబడిన మూడు లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు.

• తహసీల్దార్ ఎదుట ఒకరు బైండోవర్

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రానికి చెందిన ఇనుగాల రాముల అనే వ్యక్తిని గురువారం తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్‌రావు ఎదుట పోలీసులు బైండోవర్ చేశారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ సర్పంచు మాదాసు సతీశ్‌పై ఆగస్టు 30న మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద తన భూమిని దౌర్జన్యంగా ఇతర వ్యక్తికి మార్పిడి(పట్టా) చేశాడని తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్లకార్డులతో ప్రదర్శన చేసినట్లు మాజీ సర్పంచు మాదాసు సతీశ్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో ఆరోపణలకు ఆధారాలు లభించలేదని, తప్పుడు ఆరోపణలతో పరువుకు నష్టం కలిగించినందుకు రాములను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని ఎస్సై వెంకటేశ్ పేర్కొన్నారు.

• ప్రభుత్వ భూమిని కాపాడండి

ధర్మారం: మండలంలోని సాయంపేట గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ గురువారం ఆ గ్రామానికి చెందిన పలువురు తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. గ్రామ శివారులో సర్వేనెంబర్ 69, 84, 88లోని ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. గ్రామానికి చెందిన 30 మంది రైతులు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ఉదయ్‌కుమార్‌కు అందించారు.

• స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ఓదెల: రానున్న స్థానిక ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పార్టీ ప్రచారి తిరుపతి పిలుపునిచ్చారు. మండలంలోని బాయమ్మపల్లెలో గురువారం కార్యకర్తల సమావేశం జరిగింది. నాయకులు అనిల్‌రావు, మహేందర్, రాజేందర్, సదయ్యగౌడ్, అనిల్, నాగరాజు, మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

• సర్వేపల్లి జయంతి

మంథనిరూరల్: మండలంలోని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం నర్సింహరావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంను సన్మానించారు.

• పేకాట స్థావరంపై పోలీసుల దాడి

గోదావరిఖని: స్థానిక గాంధీనగర్ వంకబెండు సమీపంలోని ఓ ఇంట్లో నడుస్తున్న పేకాట స్థావరంపై గురువారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు దాడిచేశారు. ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.11,840 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

• 8 నుంచి జోనల్ స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 8 నుంచి జోనల్ స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈవో రాజయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. 8న అండర్ 14, 17 విభాగాల్లో బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, 9న అండర్ 14, 17 విభాగాల్లో బాలురకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, 10న బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. సుల్తానాబాద్, ఓదెల, జూలపల్లి, ఎలిగేడు మండలాల జట్లు పాల్గొనాల్సి ఉందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఎస్జీఎఫ్ జోనల్ కార్యదర్శి రమేశ్ 94906 74874, ప్రణయ్ 96183 36976 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

• నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

ఓదెల: మండలంలో శుక్రవారం జరిగే గణేశ్ నిమజ్జనం ప్రశాంతగా జరుపుకోవాలని తహసీల్దార్ ధీరజ్‌కుమార్ అన్నారు. గణేశ్ మండపాల నిర్వాహకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు పాటించాలన్నారు. పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ పాల్గొన్నారు.

• ఏర్పాట్లపై రివ్యూ సమావేశం

ఎలిగేడు: మండలంలోని 12 గ్రామాల్లో శుక్రవారం జరిగే వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎల్‌పీవో వేణుగోపాల్, ఎలిగేడు ఎస్సై ఎల్.మధుకర్ కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లపై రివ్యూ సమావేశం జరిగింది.

• చెరువుల వద్ద ఏర్పాట్లు చేయాలి

పాలకుర్తి: వినాయక నిమజ్జనం సందర్భంగా మండల పరిధి గ్రామాల్లోని చెరువుకట్టల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ మండల యూత్ విభాగం అధ్యక్షుడు మాదాసు అరవింద్ ఎంపీడీవో రామ్మోహనచారికి కోరారు. గురువారం ఎంపీడీవోను కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు.

గని ఉద్యోగులకు వాటర్ బాటిళ్ల అందజేత

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–5 ఓసీపీ ఉద్యోగులకు గురువారం జీఎం లలిత్‌కుమార్ కూల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. అలాగే 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో బహుమతులు సాధించిన ఉద్యోగులను అభినందించారు. కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి డి.రమేశ్, యూనియన్ నాయకులు మడ్డి ఎల్లయ్య, ఏరియా ఇంజినీర్ పి.రమేశ్, గని స్టాట్యూటరీ మేనేజర్ డి.రమేశ్‌బాబు, గని మేనేజర్ అనిల్ గబాలే, రక్షణాధికారి పానుగోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు సర్కార్ ప్రాధాన్యం

కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి: పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లిలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సదయ్యయాదవ్ తదితరులున్నారు. అలాగే జూలపల్లి మండలం పెద్దాపూర్‌కు చెందిన కల్లెపెల్లి సంపత్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50 లక్షల విలువైన ఎల్‌వోసీ అందజేశారు.

ఏఐటీయూసీలో పలువురు ఉద్యోగుల చేరిక

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–5 ఓసీపీకి చెందిన పలువురు ఉద్యోగులు గురువారం ఏఐటీయూసీలో చేరారు. వీరికి కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. సామెల సుధాకర్, తోట లక్ష్మయ్య, మంథని మల్లేశ్ చేరారు. నాయకులు మాదన మహేశ్, రంగు శ్రీనివాస్, గండి ప్రసాద్, బోగ సతీశ్‌బాబు, సాయన్న పాల్గొన్నారు.

వంద టన్నుల యూరియా పంపిణీ

మంథనిరూరల్: మంథని మండలంలోని ఆయా గ్రామాల్లో డీసీఎంఎస్ ద్వారా మూడురోజుల వ్యవధిలో వంద మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేసినట్లు ఏడీఏ అంజనీ మిశ్రా తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల వారిగా ఆయా డీసీఎంఎస్‌ల ద్వారా అందించినట్లు ఆమె పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందొద్దని, ప్రతీ ఒక్కరికి యూరియా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

నందిమేడారంలో బీజేపీ పల్లె నిద్ర


పల్లె నిద్రలో పాల్గొన్న నాయకులు

ధర్మారం: మండలంలోని నందిమేడారంలో బీజేపీ మండల అధ్యక్షుడు తీగుళ్ల సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు సూచించారు. జిల్లా కోశాధికారి దశరథరెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు యాళ్ల తిరుపతిరెడ్డి, నాయకులు సందనవేని లక్ష్మణ్, ఐటీ సెల్ కన్వీనర్ కొక్కుల బాలకృష్ణ, బీజేవైఎం మండల మాజీ అధ్యక్షుడు మణికంత, మండల ఉపాధ్యక్షుడు దేవి కుమురేశ్, కర్రె లక్ష్మణ్, సామంతుల కిరణ్‌కుమార్, నాయకులు దేవి రాజలింగు, తిరుపతి, రాజయ్య, రమేశ్, రాజు పాల్గొన్నారు.


జ్యోతినగర్: మున్సిపల్ అధికారులు రోడ్డు వేయరు.. ప్రజల ఇబ్బందులు తీరవు అనే చందంగా సింధూర కళాశాల రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో శ్రీమయి గ్యాస్ గోడౌన్ నుంచి సింధూర కళాశాలకు వెళ్లే రోడ్డుతో కొంత దూరం సీసీరోడ్డు వేశారు. మరో 100 మీటర్ల వరకు రోడ్డు వేస్తే ప్రజల కష్టాలు తీరేవి. కానీ రోడ్డు వేయకపోవడంతో వాహనదారులు, జంగాలపల్లె, రామయ్యపల్లెకు వెళ్లే ప్రజలు అవస్థలు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సీసీరోడ్డు వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

కోలిండియా స్థాయిలో రాణించాలి


చెస్ పోటీలను ప్రారంభిస్తున్న జీఎంలు సుధాకర్‌రావు, నాగేశ్వరరావు

రామగిరి: క్రీడాకారులు కోలిండియా స్థాయిలో రాణించి సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ–3, ఏపీఏ ఏరియా 2025–26 వార్షిక క్రీడా పోటీలను గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సీఈఆర్ క్లబ్‌లో ప్రారంభించారు. అనంతరం అన్ని క్రీడల కెప్టెన్లను పరిచయం చేసుకున్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రారెడ్డి, రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం ఎం.రాంమోహన్, పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, క్రీడల సమన్వయకర్త అంజయ్య పాల్గొన్నారు.

ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం


గోదావరిఖని: సన్మానిస్తున్న కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి


సుల్తానాబాద్: అల్ఫోర్స్‌లో..


జూలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


సుల్తానాబాద్‌రూరల్: ప్రిన్సిపాల్‌కు సన్మానం


ధర్మారం: ఉపాధ్యాయులకు సన్మానం


కమాన్‌పూర్: రొంపికుంట ప్రభుత్వ స్కూల్‌లో..

గోదావరిఖని/ధర్మారం/జూలపల్లి/కమాన్‌పూర్/సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

సూపర్‌ఫాస్ట్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలి


వినతిపత్రం అందిస్తున్న శ్రీనివాస్

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్‌లో పలు రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని కోరుతూ డీఆర్‌యూసీసీ ప్రతినిధి అనుమాస శ్రీనివాస్ గురువారం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ చీఫ్ ప్యాసింజర్ ట్రాఫిక్ మేనేజర్ (సీపీటీఎం)ను కలిసి వినతిపత్రం అందజేశారు. రామగుండం రైల్వేస్టేషన్ మీదుగా అన్ని రాష్ట్రాలకు చెందినవారు ప్రయాణిస్తుంటారని, పలు సూపర్‌ఫాస్ట్ రైళ్లకు స్థానికంగా హాల్టింగ్ కల్పించాలన్నారు. సీపీటీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

అవయవదానంపై అవగాహన ఉండాలి


అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

రామగిరి: అవయవదానంపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి అన్నారు. ఆర్జీ–3 ఏరియా వీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు గురువారం అవయవదానంపై అవగాహన కల్పించారు. శిక్షణ పొందిన 50మంది అవయవదానానికి అంగీకరించగా వారికి డోనర్‌కార్డులు అందజేశారు. వీరిని ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి అభినందించారు. మేనేజర్ సుజిత్, ఓవర్‌మెన్లు శ్రీనివాస్, సాంబయ్య పాల్గొన్నారు.